నమస్తే తెలంగాణ

మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్

12 | సోమవారం 28 ఏప్రిల్ 2025 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD




బహిరంగ సభకు వెళ్తూ నినాదాలు చేస్తున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

## వచ్చేది బీఆర్ఎస్ సర్కారే

- మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య
- కాసిపేటలో 50 మంది బీఆర్ఎస్‌లో చేరిక



మడావి అనంతరావుకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

కాసిపేట, ఏప్రిల్ 27 : మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రజలంతా కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య స్పష్టం చేశారు. ఆదివారం కాసిపేట మండల కేంద్రంలో దేవాపూర్ మేజర్ పంచాయతీ నుంచి సీనియర్ నాయకుడు మడావి అనంతరావు తన అనచరులు 50 మందితో కలిసి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం, తెలంగాణ ప్రజల కోసం ఆలోచించే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, దండవేణి చందు, కైలాస్, అనీల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్



నస్పూర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు









రామకృష్ణాపూర్‌లోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్



కాగజ్‌నగర్ : రజతోత్సవ సభకు బయల్దేరిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

# గులాబీ పండుగ

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలిన శ్రేణులు

- జెండాలు ఆవిష్కరించి వాహనాలు ప్రారంభించిన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు
- దారులన్నీ ఎల్కతుర్తి వైపు..
- గులాబీమయమైన చౌరస్తాలు
- జై తెలంగాణ.. జైజై కేసీఆర్ నినాదాల హోరు
- టీవీలకు అతుక్కుపోయి అధినేత ప్రసంగాన్ని ఆసక్తిగా విన్న ప్రజలు





తాండూర్ మండలం నుంచి రజతోత్సవ సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు





కాసిపేట : దేవాపూర్‌లో బయల్దేరుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

*ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఊరూ.. వాడలన్నీ కదిలాయి. ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు పార్టీ జెండాలు ఆవిష్కరించి, వాహనాలను ప్రారంభించగా ఎల్కతుర్తి వైపునకు సాగాయి. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దండులా తరలివచ్చి జై తెలంగాణ.. జైజై కేసీఆర్.. నినాదాలతో హోరెత్తించగా దారులన్నీ మారుమోగాయి. ఎటు చూసినా గులాబీ జెండాలే దర్శనమిచ్చాయి. ఇక టీవీలకు అతుక్కుపోయిన సబ్బండవర్గాలు అధినేత కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నాయి.*

**- మంచిర్యాల, ఏప్రిల్ 27(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ 25 ఏండ్ల పండుగకు మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల నుంచి శ్రేణులు ఉప్పెనలా తరలివెళ్లాయి. ఒక్కో నియోజకవర్గం నుంచి నాలుగు వేల నుంచి ఐదు వేల మంది బస్సులు, కార్లు.. తదితర వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. చెన్నూర్, రామకృష్ణాపూర్‌లో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ బీఆర్ఎస్ పార్టీ జెండాలు ఎగరేశారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వాహనాలను ప్రారంభించారు. మంచిర్యాలలోని ఎల్ఐసీ కాలనీ, నస్పూర్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించి ఎల్కతుర్తికి బయలుదేరారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆపై ఆయాచోట్ల పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం నుంచి ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కాగజ్‌నగర్ పట్టణం నుంచి రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ శ్రేణులతో కలిసి బయలుదేరి వెళ్లారు. కేసీఆర్‌ను చూసేందుకు.. సారు మాట్లాడేది వినేందుకు స్వచ్ఛందంగా సభకు వెళ్తున్నామంటూ పలువురు అభిమానులు తెలుపగా, ఇక ఇండ్ల వద్దనున్న అన్ని వర్గాల ప్రజలు టీవీలకు అతుక్కుపోయి అధినేత ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. మొత్తానికి రజతోత్సవ సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో శ్రేణుల్లో జోష్ కనిపించింది.





రెబ్బెన : గోలేటి నుంచి బయల్దేరుతున్న కార్యకర్తలు, నాయకులు



జైనూర్ : కేసీఆర్ సభకు బయల్దేరుతున్న బీఆర్ఎస్ శ్రేణులు



శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్ వద్ద తెలంగాణ అమరవీరులకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు



### మళ్లీ కేసీఆర్ పాలనే కోరుకుంటున్నరు

*మంచిర్యాలటౌన్, ఏప్రిల్ 27 : కనీవినీ ఎరుగని రీతిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను నిర్వహించాం. కేసీఆర్ 25 ఏళ్లక్రితం టీఆర్ఎస్‌ను స్థాపించారు. ఆంధ్రాపాలన వద్దు, తెలంగాణ పాలనే ముద్దు అనే నినాదంతో ముందుక సాగారు. 14 ఏండ్ల పాటు ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించి నంబర్‌వన్‌గా నిలిపారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని ప్రజలంతా ఛీ..కొడుతున్నారు. మళ్లీ కేసీఆర్ పాలనే కావాలని కోరుకుంటున్నరు.*

**- నడిపెల్లి దివాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే**

### దేశ రాజకీయాలు శాసించేలా సభ



*కాగజ్‌నగర్, ఏప్రిల్ 27 : దేశ రాజకీయాలు శాసించేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభ కొనసాగింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగం స్ఫూర్తి దాయకంగా ఉంది. నాడు ఆంధ్ర వలస వాదులు తెలంగాణ సంపదను దోచుకున్నారు. కేసీఆర్ అలుపెరగని పోరాటం చేసి తెలంగాణను సాధించారు. అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అన్ని వర్గాలకు మేలు చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో ఉన్న బీజేపీ నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకుంటాం.*

**- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర నాయకుడు**



### కేసీఆర్‌ను చూసేందుకు వచ్చిన..

*కేసీఆర్‌ను దగ్గర నుంచి చూసేందుకు వచ్చిన..ఆయన మాటలు వినకుండా కాంగ్రెస్‌కు ఓటేసి ఆగమైనం..ఇప్పుడు ఎట్లా అని తండ్లాతున్నం..మళ్లీ ఎన్నికల వరకు ఆగాల్సిందే..కాంగ్రెస్ వాళ్ల ఆగడాలు భరించాల్సిందే తప్ప చేసేదేమీ లేదు. కేసీఆర్ పథకాలను పేర్చు మార్చి అమలు చేయకుండా పైసలు లేవని చెప్పి మొత్తం లేకుండా చేశారు. పేదలు, రైతుల ఉసురు కాంగ్రెస్ సర్కార్‌కు, సీఎం రేవంత్‌కు తగులుద్ది.*

**- గణపతి, కుమ్రం భీం ఆసిఫాబాద్**

# మళ్లీ అధికారం మాదే

- కాంగ్రెస్ ఆచరణ సాధ్యంకాని హామీలతో మోసం చేసింది
- 45 వేల ఉద్యోగాలేవీ వివేక్?
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 'హస్తం'కు బుద్ధిచెప్పాలి
- ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉంటాం
- బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్

చెన్నూర్, ఏప్రిల్ 27 : రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్ పార్టీయేనని మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ విప్ బాల్క సుమన్ పేర్కొన్నారు. రజతోత్సవ సభ సందర్భంగా ఆదివారం చెన్నూర్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరేశారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం పార్టీ శ్రేణులు, ప్రజలనుద్దేశించి మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించి దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపిన ఘనత కేసీఆర్‌దేనని కొనియాడారు. కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. చెన్నూర్ నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి 45 వేల ఉద్యోగాలిస్తామని చెప్పిన వివేక్ ఏ ఒక్కరికైనా ఉద్యోగం ఇచ్చారా అని ప్రశ్నించారు. అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం పెడుతామన్నరు.. పెట్టారా అని ప్రశ్నించారు. మున్సిపాలిటీల్లో. ప్రతి మండల కేంద్రంలో స్కిల్ డెవలప్ సెంట్రర్లు పెడుతామన్నరు.. పెట్టారా..? గోదావరి, ప్రాణహిత నదులకు కరకట్టలు కట్టిస్తామన్నరు.. కట్టించారా అంటూ ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా మంజూరు చేయించిన రెవెన్యూ డివిజన్‌ను, అస్నాద్, పారుపల్లి మండలాలను రద్దు చేయించారని మండిపడ్డారు. చెన్నూర్‌లో ఏర్పాటు చేసిన బస్ డిపోతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను తన మీద ఉన్న కోపంతో రద్దు చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ప్రారంభించిన వంద పడకల దవాఖాన పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు, తాగు నీరందించే చెన్నూర్ ఎత్తి పోతల పథకాన్ని మంజూరు చేయించి, అప్పటి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తే.. ఆ పనులను రద్దు చేయించారని మండిపడ్డారు. మాయమాటలతో చెన్నూర్ నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన ఎమ్మెల్యే వివేక్.. తన ఇంట్లో మాత్రం మూడు పదవులు పొందారని, ఇంకా మంత్రి పదవి కోసం పాకులాడుతున్నారని చెప్పారు. ఎమ్మెల్యే పీఏ జోరుగా ఇసుక రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నాడని ఆరోపించారు. ఎమ్మెల్యే వివేక్ బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేయడం తప్ప.. ఈ 16 నెలల్లో ఒక్క పని కూడా చేసింది లేదన్నారు. తన హయాంలో రెండు నెలలకో మంత్రిని పిలిపించి అనేక అభివృద్ధి పనులు చేపట్టానని, ఇప్పుడు ఒక్క మంత్రి అయినా వస్తున్నారా...? అంటూ ప్రశ్నించారు. ప్రజల కోసం ఎవరు పని చేశారో...? తమ కుటుంబం కోసం ఎవరు పని చేస్తున్నారో...? ప్రజలు గమనించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కావాలనే ఇన్ని రోజులు ఓపిక పట్టామని, ఇక ప్రజా సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. మళ్లీ చెన్నూర్ నియోజకవర్గం నుంచే పోటీ చేసి గెలుస్తానని తెలిపారు. పోలీసులు.. అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లాగా పని చేస్తే బాగుండదని హెచ్చరించారు. తిరిగి అధికారంలోకి రాబోయేది తమ పార్టీయేనని, అలాంటి అధికారుల పేర్లు రాసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి నాయకుడు రాజా రమేశ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల దామోదర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మోతె తిరుపతి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ బాపురెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.